మాజీ మంత్రి హరీశ్‌రావును సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు సన్మానం

కొడకండ్ల, మార్చి 24 : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత డాక్టర్ నెముురుగొమ్ముల సుధాకర్‌రావు సంతాప సభ ఆదివారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లిలో జరిగింది. ఈ నేపథ్యంలో సంతాప సభకు వెళ్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించారు.

కనీస వేతనం అమలు చేయాలి : సీఐటీయూ

పాలకుర్తి, మార్చి 24 : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న పాలకులను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనాలను పెంచి కార్మికుల కుటుంబాలకు చేయూతనివ్వాలన్నారు. లేకుంటే సీఐటీయూ నేతృత్వంలో ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

ఘనంగా మట్టల ఆదివారం పండుగ

జనగామ చౌరస్తా, మార్చి 24 : జనగామ పట్టణంలోని చర్చిల్లో క్రైస్తవులు మట్టల ఆదివారం పండుగ నిర్వహించారు. ఉస్పుర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, ది అబండెంట్ లైఫ్, ఇమ్మాన్యుయేల్, జియాన్, అగాపే, గెత్సెమనే ప్రార్థన మందిరాల్లో వేడుకలు కొనసాగించారు. యేసుక్రీస్తును సిలువ వేసే ఐదు రోజుల ముందు జెరుసాలెంలో క్రీస్తు ప్రవేశ రోజును స్మరించుకున్నారు. క్రైస్తవులు చిన్నారులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కేఎం జాన్, ఫిలిప్, జీ నర్సింగ రావు, రవికుమార్, మోజెస్ కుమార్, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న పొదల రాజు

కడియం కావ్య విజయానికి కృషి చేస్తాం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24 : పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్య విజయం కోసం కృషి చేస్తామని మండలంలోని మీదికొండకు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పొదల రాజు అన్నారు. తాటికొండకు చెందిన జోగు కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని రాజు పరామర్శించారు. రూ.2 వేల నగదుతోపాటు, 50 కిలోల బియ్యం అందించాడు. రాజు మాట్లాడుతూ కడియం కావ్య గెలుపుకోసం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొదల గట్టయ్య, వెంకటయ్య, పాపయ్య, రాజు, ప్రవీణ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

హసన్‌పర్తి, మార్చి 24 : భీమారంలోని స్వయంభూ ఎర్రగట్టుగుట్ట వేంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. హోలీ పర్వ దినం నుంచి ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ జాతరకు మేకపోతుల బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. నేటి రాత్రి 10 గంటలకు భీమారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి రథాలపై స్వామివారు, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ప్రతిమలను ఊరేగింపుగా ఎర్రగట్టుగుట్ట ఆలయానికి తీసుకెళ్లి కల్యాణం జరిపించనున్నారు. దీంతో జాతర ప్రారంభమవుతుంది. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో కిషన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City
బీబీనగర్‌లో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

- రైతు రఘుపతి వద్ద తీసుకున్న డబ్బులు తిరిగివ్వాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్

రఘుపతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి 24 : రైతు రఘుపతి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని, మృతుడి వద్ద తీసుకున్న డబ్బులు వెంటనే తిరిగివ్వాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు వచ్చిన ఆయన మృతుడు రఘుపతి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రైతు రఘుపతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. భూమిని రికార్డుల్లో నమోదు చేయకపోవడంతో రఘుపతి ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన వివరించారు. అధికారులకు డబ్బులిచ్చి 18 నెలలవుతున్నా ఆ భూమి రికార్డుల్లోకి ఎక్కకపోగా, మరింత డబ్బు కావాలని డిమాండ్ చేయడంతో మనస్తాపానికి గురైన రైతు రఘుపతి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పల్లా రాజేశ్వర్‌రెడ్డి వివరించారు.

రైతులను పీడిస్తున్న అధికారులు

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత రెవెన్యూ అధికారులు డబ్బులకు కక్కుర్తి పడుతూ లంచాల పేరిట రైతులను పీడిస్తున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 'ధరణి' ద్వారా 95 శాతం రైతుల సమస్యలు పరిష్కారమయ్యాయని వివరించారు. మిగిలిన రైతుల భూములకు సంబంధించి సమస్యలున్నా వాటిని నేటి ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వంద రోజులు దాటినా నేటికీ ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. కలెక్టర్, ఆర్డీవో తహసీల్దార్లకు ఈ సమస్యలు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. రఘుపతి దగ్గర డబ్బులు తీసుకున్న సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే మండల వ్యాప్తంగా రైతులంతా ఉద్యమించి తహసీల్ ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. మొదటి నుంచి ఇద్దరు అధికారులపై ఆరోపణలు వస్తుంటే ఒక్కరిపైనే కేసు నమోదు చేసినట్లు గ్రామస్తులు చెప్పడం విస్మయానికి గురి చేస్తున్నదన్నారు. తప్పు చేసిన ఇద్దరికీ శిక్ష పడాల్సిందేనని పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. మృతుడు రఘుపతి కుటుంబానికి అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, నాయకులు పూర్ణచందర్, గిద్దెల రమేశ్, నరేందర్, గోపాల్, తిరుపతి,. బాలమల్లు, దూడల కనుకయ్యగౌడ్, మద్దికుంట రాధ, నరేందర్, ప్రభాకర్, నర్సిరెడ్డి, జంపయ్య, ప్రతాపరెడ్డి, ముశిని రాజు గౌడ్ పాల్గొన్నారు.

వధూవరులకు పల్లా ఆశీర్వాదం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ సోదరుడు కిష్టయ్య కుమార్తె దివ్య వివాహం ఆదివారం స్థానిక ఎస్వీ గార్డెన్స్‌లో జరిగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇర్రి రమణారెడ్డి, మండల నాయకులు గంగం సతీశ్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్, దూడల కనకయ్యగౌడ్, ముశిని రాజుగౌడ్, మద్దికుంట రాధ, నరేందర్, షబ్బీర్, జిల్లా సందీప్, బొమ్మెన సందీప్, అనిల్‌రెడ్డి, సిద్ధులు, వేణుగోపాల్, వినోద్, జావీద్, ప్రతాప్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, ప్రభాకర్, గుర్రపు బాలరాజు, నర్సిరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలు వాయిదా

జనగామ చౌరస్తా, మార్చి 24 : జనగామ పట్టణంలో వచ్చే నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించాలనుకున్న దుర్గామాత ఉత్సవాలను వాయిదా వేశారు. వీటిని వచ్చే అక్టోబర్ 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు విజయ దుర్గామాతా ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం స్థానిక బతుకమ్మకుంట ఆవరణలోని దేవాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అన్ని కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిర్మించిన శివాలయం, దుర్గామాత ఆలయం సంప్రదాయానికి విరుద్ధంగా ఉందని, అందుకే పట్టణ నష్టాల పాలవుతున్నారని పేర్కొన్నారు. శివాలయం ప్రస్తుతం ఉన్న స్థలం నుంచి ఎల్లమ్మ దేవాలయం పక్కనే వాయువ్య దిశలో నిర్మించాలని సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. శివాలయం నిర్మాణం, విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు సమయం పడుతున్నందున దుర్గామాతా ఉత్సవాలను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, ప్రముఖ సిద్ధాంతి కృష్ణమాచార్య, ఆలయ పూజారి రాజలింగ ఆరాధ్య, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల సత్యం, వాంకుడోత్ అనిత, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బుగులు వేంకటేశ్వరుడికి చక్రస్నానం

- స్వామివారికి అభిషేకాలు, అర్చనలు
- చిల్పూరులో ముగిసిన బ్రహ్మోత్సవాలు

వేంకటేశ్వరస్వామికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

చిల్పూరు, మార్చి 24 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ నెల 16న ప్రారంభమైన వేడుకలు ఆదివారం నిర్వహించిన చక్రస్నానంతో పరిసమాప్తమయ్యాయి. స్వామివారిని రోజుకోరీతిలో అలంకరించిన అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారని ఉత్సవ కమిటీ చైర్మన్ యాదవరెడ్డి వివరించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం హోమం, బలిహరణం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం చేపట్టారు. అనంతరం పుష్పయాగం తిరువీధి సేవ, ఏకాంతసేవ, ద్వాదశారాధన, ధ్వజారోహణం, కంకణోద్వాసన, మహాదాశీర్వచనం, సప్తవర్ణాలు, పండిత సన్మానం నిర్వహించినట్లు యాదవరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, ఎస్సై ముత్యం రాజేందర్, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు సంగోజు మోహనాచారి, పెద్ది నారాయణ, పుల్యాల నారాయణరెడ్డి, జక్కుల రాజశేఖర్, కనకం మధు, గాజుల రజిని, బీ బాలరాజు, పీ కిరణ్‌రెడ్డి, మేకల మల్లేశం పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన జడ్జిలు

ఆలయ ఆవరణలో జడ్జిలు

వెంకటాపూర్, మార్చి 24 : మండలంలోని రామప్ప దేవాలయాన్ని ములుగు జిల్లా జడ్జి పీవీపీ లలితాశివజ్యోతితో పాటు వివిధ జిల్లాల జడ్జిలు ప్రతిమ, కరుణాకర్, లక్ష్మీశారద, చంద్రశేఖరప్రసాద్, శ్రీదేవి సందర్శించగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో వారిని శాలువాలతో సన్మానించి, ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్‌ల ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ శిల్పకళ అద్భుతంగా ఉందని కొనియాడారు. రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై చల్ల రాజు, పోలీస్, రెవెన్యూ, కోర్టు, దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు. కాగా, ఆదివారం రామప్ప దేవాలయం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది పర్యాటకులు, పలువురు అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో వేగం పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 24 : ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) పనుల్లో వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఐసీసీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్దేశిత గడువులోగా సెంటర్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో పొందుపరిచిన అంశాలను ఏజెన్సీ ప్రతినిధులు కమిషనర్‌కు వివరించారు. బల్దియా పరిధిలోని 7 జంక్షన్‌లు, ట్రాఫిక్‌కు సంబంధించిన దృశ్యాలు కనిపించేలా ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు. జంక్షన్‌లోని ఒకవైపు మాత్రమే రద్దీ ఉన్నప్పుడు ఐసీసీ సెంటర్‌లోని ప్రత్యేక యాప్ ద్వారా నియంత్రించవచ్చని చెప్పారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో భాగంగా గ్రేటర్‌లోని 66 డివిజన్‌ల వ్యాప్తంగా జీఐఎస్ (జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ సిస్టం) ద్వారా మ్యాపింగ్ చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంజయ్‌కుమార్, ఐటీ మేనేజర్ రమేశ్, టెక్నీషియన్ పవన్ పాల్గొన్నారు.

వాహనాలపై నిఘా ఉంచాలి..

అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎంజీఎం సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్‌ను ఆమె సందర్శించారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ ముఖ్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

ఐసీసీ సెంటర్‌ను పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు

ఒంటెద్దు పోకడలు పనికిరావు

- కాంగ్రెస్‌కు నష్టం చేసేలా పెద్ది కృష్ణమూర్తి వైఖరి
- మండల ఇన్‌చార్జి కాకిరాల హరిప్రసాద్

దేవరుప్పుల, మార్చి 24: ఒంటెద్దు పోకడలకు తోడు గ్రామ శాఖలతో సమన్వయం లేకపోవడంతోనే పెద్ది కృష్ణమూర్తిని కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు ఆ పార్టీ మండల ఇన్‌చార్జి కాకిరాల హరిప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షుడు నల్ల శ్రీరాం అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్ది కృష్ణమూర్తి పార్టీ సమాచారాన్ని గ్రామాలకు చేర్చడం లేదన్నారు. మండల కేంద్రంలో జరిగే కార్యక్రమాలకు తమను ఆహ్వానించడంలేదని పలుమార్లు ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే యశస్విరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దృష్టికి తెచ్చారని వివరించారు. ఈ నేపథ్యంలో అందరినీ కలుపుకునిపోవాలని పెద్ది కృష్ణమూర్తికి పలుమార్లు ఝాన్సీరెడ్డి సూచించినా మార్పు లేకపోవడంతో పార్టీ మండల అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు హరిప్రసాద్ వెల్లడించారు. మండలంలోని మెజార్టీ గ్రామాల పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన మండల అధ్యక్షుడిగా దళిత సామాజిక వర్గానికి చెందిన నల్ల శ్రీరాంను నియమించామన్నారు. ఇప్పటికైనా పెద్ది కృష్ణమూర్తి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని, లేకుంటే అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సురేశ్‌బాబు, కే ధర్మారెడ్డి, పాండు కృష్ణ, ఓడపల్లి రవీందర్, సైదుల్‌రెడ్డి, పరమేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, యూత్ మండల నాయకుడు బోనగిరి యాకస్వామి, సావిత్రి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాకిరాల హరిప్రసాద్

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, మార్చి 24 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. ఇటీవల జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో తాను ఓ కార్యక్రమంలో పాల్గొని టీ తాగుతున్న క్రమంలో కొందరు పండ్లు, కూరగాయలు అమ్ముకునే వీధి వ్యాపారులు వచ్చి వారి సమస్యలు వివరించారని ఆయన తెలిపారు. వారి సమస్యలు విని ఓదార్చిన తాను ఎన్నికల కోడ్ ఉల్లంఘించానని అధికారులు నాపై కేసు నమోదుకు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. శనివారం పెంబర్తిలో ఓ కాంగ్రెస్ నాయకుడు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడితో పాటు ఏసీపీ దామోదర్‌రెడ్డి వెళ్లారని తెలిపారు. ఈ విషయం ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు రాలేదా అని పల్లా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ముందుపెట్టుకొని ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేనైన తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే పెంబర్తిలో చలివేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులతో పాటు ఆ కార్యక్రమంలో పాల్గొన్న అధికారిపై కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సహజ రంగులతో హోలీ జరుపుకోవాలి

ఏసీపీ ఆర్ భీమ్‌శర్మ

ఆర్ భీమ్‌శర్మ, ఏసీపీ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24 : హోలీ వేడుకలను సహజ రంగులతో సంతోషంగా జరుపుకోవాలని ఏసీపీ ఆర్ భీమ్‌శర్మ ప్రజలను కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హోలీ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన రంగులతో ఆడుకుంటే చర్మ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వయసుతో సంబంధం లేకుండా, కుల మతాలకతీతంగా సంతోషంగా జరుపుకునే హోలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వొద్దన్నారు. బలవంతంగా, పరిచయం లేని వ్యక్తులకు రంగులు చల్లి వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని ఏసీపీ సూచించారు.

ఎమ్మెల్యే కడియం హోలీ శుభాకాంక్షలు

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఏసీపీ ఆర్‌బీమ్ శర్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ ముస్కు రాజు వేర్వేరు ప్రకటనల్లో హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బతుకమ్మకుంటలో హోలీ వేడుకలు

జనగామ చౌరస్తా, మార్చి 24 : జనగామ పట్టణం బతుకమ్మకుంట ఆవరణలో సోమవారం ఉదయం 6 నుంచి 11 గంటల వరకు హోలీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారోజు రామేశ్వరాచారి తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీజే పాటలతో జరిగే హోలీ సంబురాల్లో కుల, మతాలకతీతంగా పుర ప్రముఖులు, మహిళలు, యువకులు, పిల్లలు, పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బ్రహ్మచారిని సత్కరిస్తున్న నాయకులు

బ్రహ్మచారికి ఘన సన్మానం

బచ్చన్నపేట, మార్చి 24 : సాహితీ రంగంలో ఇటీవల డాక్టరేట్ పొందిన మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు ఉప్పలోజు బ్రహ్మచారిని ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. బ్రహ్మచారి నివాసానికి వెళ్లి సత్కరించారు. బ్రహ్మచారి భవిష్యత్‌లో మరిన్ని ఆవార్డులు, బహుమతులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెల్దుర్తి శ్రీనివాస్, మేడోజు నర్సింహాచారి, యాదగిరి, వలబోజు భాస్కరాచారి, కృష్ణమూర్తి, ధర్మాచారి, శ్రావణ్‌కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్, అమర్, సాంబాచారి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జనగామ చౌరస్తా, మార్చి 24 : జనగామ పట్టణం సరస్వతి శిశు మందిర్‌లో 1998-99 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం వేడుకలా జరిగింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు అదివారం ఒక్కచోటకు చేరుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గణేశ్, లలిత, రేణుక, అనురాధ, కృష్ణవేణి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

బచ్చన్నపేట, మార్చి 24 : మండలంలోని ఆలింపూర్‌కు చెందిన సీపీఐ నాయకుడు బంటు పాండు సతీమణి పద్మ(50) ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఆమె మృతి పట్ల జిల్లా నాయకుడు మంగళంపల్లి జనార్దన్ ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మసూద్, మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు దేవి ఎల్లారెడ్డి, సీపీఐ నేత ఉమెంతల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి కొమ్మాల జాతర

గీసుగొండ, మార్చి 24 : కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సోమవారం ప్రారంభం కానున్నది. దేవాదాయ, పోలీసు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోలీ రోజు స్వామి వారికి అర్చకులు పూర్ణాహుతి, ధ్వజపట ఉద్వాసన, శకట యానోత్సవం అనంతరం భక్తి బండ్లు తిరగడంతో జాతర ప్రారంభమవుతుంది. జాతరకు ఉమ్మడ